# హిందూ మైనారిటీ మరియు సంరక్షకత్వ చట్టము, 1956

## ( 1956 లోని 32 వ చట్టము )

[25వ ఆగస్టు, 1956.]

హిందువులలో మైనారిటీకిని సంరక్షకత్వమునకును సంబంధించిన శాసనములోని కొన్ని భాగములను సవరించి క్రోడీకరించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది :—

సంగ్రహనామము, విస్తరణము.

1. (1) ఈ చట్టమును హిందూ మైనారిటీ మరియు సంరక్షకత్వ చట్టము, 1956 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్మూ—కాశ్మీరు రాజ్యము మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును, మరియు ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రములలో అధివాసముగల హిందువులకు, వారు సదరు రాజ్యక్షేత్రముల వెలుపలనున్నను, వర్తించును.

1890లోని 8వ చట్టమునకు ఈ చట్టము అనుపూరకమై యుండుట.

2. ఈ చట్టములోని నిబంధనలు, సంరక్షకులు మరియు సంరక్షితుల చట్టము, 1890 నకు అదనమైనవిగా నుండునేగాని, ఇందు ఇటు పిమ్మట అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప, ఆ చట్టమునకు భంగము కలిగించునవిగా ఉండవు

చట్టముయొక్క వర్తింపు.

3. (1) ఈ చట్టము, ఈ క్రింది వారికి వర్తించును :—

(ఏ) వీరశైవుడు, లింగాయతుడు, లేక బ్రహ్మ సమాజము, ప్రార్థన సమాజము లేదా ఆర్య సమాజము యొక్క అనుయాయితో సహా, హిందూ మతస్థుడై, ఆ మతము యొక్క ఏదేని రూపమునకు, లేదా వికాసదశకు చెందియున్న ఎవరేని వ్యక్తి;

(బీ) బౌద్ధ, జైన, లేక సిక్కు మతమునకు చెందిన ఎవరేని వ్యక్తి; మరియు,

(సీ) ఈ చట్టము చేయబడకుండినచో, దీనిలో ఉల్లేఖింపబడిన ఏవేని విషయములలో హిందూ శాసనము గాని, ఆశాసనములో భాగముగు ఏదేని ఆచారము లేక వాడుకగాని, అతనికి వర్తించియుండదని రుజువైననేతప్ప, ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రములలో అధివాసము కలిగియుండి, మతరీత్యా ముస్లిము, క్రైస్తవుడు, పార్శీ, లేక యూదుడు కానట్టి ఎవరేని వ్యక్తి.

విశదీకరణము :— ఈ క్రిందివ్యక్తులు, సందర్భానుసారముగ, హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందిన వారు :—

(i) హిందూ, బౌద్ధ, జైన, లేక సిక్కు మతమునకు చెందిన తల్లిదండ్రుల ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ ఎవరైనను;

(ii) తల్లిదండ్రులలో ఒకరు హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందినవారైయుండి, అట్టి తల్లి లేక తండ్రి చెందియున్న, లేక చెందియుండిన జనజాతి, సమాజము, సముదాయము లేక కుటుంబము యొక్క సభ్యుడుగా పెంచబడినట్టి ఔరసుడైన లేక అనౌరసుడైన బిడ్డ ఎవరైనను;

(iii) మతాంతరణము వలనగాని పునర్మతాంతరణము వలనగాని హిందూ, బౌద్ధ, జైన లేక సిక్కు మతమునకు చెందిన వ్యక్తి ఎవరైనను;

(2) ఉపపరిచ్ఛేదము (1)లో ఏమియున్నప్పటికిని, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా అన్యథా ఆదేశించిననే తప్ప, సంవిధానము యొక్క 366వ అనుచ్ఛేదమునందలి ఖండము (25) యొక్క భావములోని ఏదేని అనుసూచిత జనజాతి సభ్యులకు ఈ చట్టములోని దేదియు వర్తించదు.

(3) ఈ పరిచ్ఛేదమునందలి నిబంధనలను బట్టి ఈ చట్టము ఏ వ్యక్తికి వర్తించునో ఆ వ్యక్తి, హిందూమతమునకు చెందినవాడు కాకున్నను, ఈ చట్టము నందలి ఏ భాగములోనైనను "హిందువు" అను పదపరిధిలో చేరియున్నట్లు అన్వయించవలెను.

4. ఈ చట్టములో,— నిర్వచనములు.

(ఏ) "మైనరు" అనగా పదునెనిమిది సంవత్సరములు నిండని వ్యక్తియని అర్థము;

(బీ) "సంరక్షకుడు" అనగా ఒక మైనరు యొక్క శరీర రక్షణకొరకుగాని, ఆస్తి రక్షణకొరకుగాని, ఆరెండింటి రక్షణకొరకుగాని బాధ్యత కలిగియున్న వ్యక్తియని అర్థము; ఈ క్రింది వారు అందు చేరియుందురు:—

(i) సహజ సంరక్షకుడు;

(ii) మైనరు యొక్క తండ్రి లేక తల్లి వీలునామా ద్వారా నియమించిన సంరక్షకుడు;

(iii) న్యాయస్థానముచే నియమింపబడిన లేక ప్రఖ్యాపింపబడిన సంరక్షకుడు;

(iv) ఏదేని కోర్ట్ఆఫ్ వార్డ్స్‌కు సంబంధించిన అనుశాసనము ద్వారాగాని, అనుశాసనము క్రిందగాని అట్లు వ్యవహరించుటకు అధికారము పొందిన వ్యక్తి;

(సీ) "సహజ సంరక్షకుడు" అనగా 6 వ పరిచ్ఛేదములో పేర్కొనిన ఎవరేని సంరక్షకుడు అని అర్థము.

5. ఈ చట్టములో అన్యథా అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప — ఈ చట్టమునకు ఇతర శాసనములను అధిగమించు ప్రభావము.

(ఏ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహిత పూర్వము అమలునందున్న హిందూ శాసనమునకు సంబంధించిన ఏదేని శాస్త్రవాక్యము, నియమము లేక అర్థాన్వయము, లేదా ఆ శాసనములో భాగమగు ఏదేని ఆచారము లేదా వాడుక, ఈ చట్టములో నిబంధనలు చేయుబడిన ఏ విషయములోనైనను ప్రభావరహితమగును;

(బీ) ఈ చట్టము ప్రారంభమగుటకు అవ్యవహితపూర్వము అమలునందున్న ఏదేని ఇతర శాసనము, ఈ చట్టములోనున్న ఏ నిబంధనలకైనను అసంగతముగా ఉన్నంత మేరకు, ప్రభావరహితమగును.

6. ఒక హిందూ మైనరు యొక్క శరీర రక్షణ కొరకును, (సమష్టి కుటుంబములో అతనికి లేక ఆమెకుగల అవిభక్త హితము మినహా) అతని ఆస్తి రక్షణకొరకును, ఈ క్రింది వారు సహజ సంరక్షకులగుదురు:— హిందూ మైనరు యొక్క సహజ సంరక్షకులు.

(ఏ) బాలుని లేక అవివాహిత బాలిక విషయములో—తండ్రి, అతని అనంతరము తల్లి; అయితే అయిదు సంవత్సరములు నిండని మైనరు యొక్క అభిరక్షణాబాధ్యత సాధారణముగా తల్లికే యుండును.

(బీ) అనౌరసుడైన బాలుని లేక అనౌరసురాలైన అవివాహిత బాలిక విషయములో —తల్లి, ఆమె అనంతరము తండ్రి;

(సీ) వివాహిత బాలిక విషయములో — భర్త;

అయితే, ఏ వ్యక్తియైనను—

(ఏ) హిందూ మతమును వదలివేసినచో, లేక

(బీ) వానప్రస్థుడు, యతి (సన్యాసి) అయి సంసారమును పూర్తిగాను అంతిమముగాను విసర్జించినచో,

ఈ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద మైనరు యొక్క సహజ సంరక్షకుడుగా వ్యవహరించుటకు అతనికి హక్కు ఉండదు.

విశదీకరణము:— ఈ పరిచ్ఛేదములో "తండ్రి" అను పదపరిధిలో మారుతండ్రి, "తల్లి" అను పదపరిధిలో మారుతల్లి చేరియుండరు.

7. మైనరైన దత్తపుత్రుని గురించిన సహజసంరక్షకత్వము, దత్తతకాగానే దత్తతండ్రికి, అతని అనంతరము దత్తతల్లికి సంక్రమించును. దత్తపుత్రుని సహజ సంరక్షకత్వము.

8. (1) ఈ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, హిందూ మైనరు యొక్క మేలుకొరకు లేక అతని సంపదను రాబట్టుటకు, రక్షించుటకు లేక దానికి మేలు చేకూర్చుటకు ఆవశ్యకము, లేక యుక్తము మరియు సముచితము అయినట్టి అన్ని కార్యములను చేయుటకు ఆ మైనరు యొక్క సహజ సంరక్షకునికి అధికారము ఉండును, కాని ఆ సంరక్షకుడు వ్యక్తిగతముగా చేసిన ఏ ఒడంబడికకైనను మైనరు బద్ధుడు కాడు. సహజ సంరక్షకుని అధికారములు.

(2) సహజ సంరక్షకుడు న్యాయస్థానము యొక్క పూర్వానుజ్ఞ లేనిదే —

(ఏ) మైనరు యొక్క స్థిరాస్తిలో ఏభాగమునైనను తాకట్టు పెట్టరాదు, ప్రభారితమొనర్చరాదు, విక్రయ, దాన, వినిమయముల ద్వారా గాని అన్యథాగాని బదిలీ చేయరాదు.

(బీ) అట్టి ఆస్తిని అయిదు సంవత్సరముల కాలమును మించిగాని, మైనరు మేజరగు తేదీదాటి ఒక సంవత్సర కాలమును మించిగాని కౌలుకు ఈయరాదు.

(3) ఉపపరిచ్ఛేదము (1) లేక ఉపపరిచ్ఛేదము(2)ను ఉల్లంఘించుచు సహజ సంరక్షకుడు స్థిరాస్తికి

(4) మైనరుకు ఆవశ్యకత కలిగినప్పుడు లేక మైనరుకు స్పష్టమైన అనుకూల్యము చేకూర్చుటకు తప్ప ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన కార్యములలో దేనినైనను చేయుటకు సహజ సంరక్షకునకు ఏ న్యాయస్థానము గాని అనుజ్ఞనీయరాదు.

(1890లోని 8వ చట్టము).

(5) సంరక్షకులు మరియు సంరక్షితుల చట్టము, 1890 యొక్క 29వ పరిచ్ఛేదము క్రింద న్యాయస్థానపు అనుజ్ఞను పొందుటకు పెట్టుకొను దరఖాస్తునకును దానికి సంబంధించియు ఆ చట్టము ఎట్లు వర్తించునో అట్లే ఉపపరిచ్ఛేదము (2) క్రింద న్యాయస్థానపు అనుజ్ఞను పొందుటకు పెట్టుకొను దరఖాస్తునకును, దానికి సంబంధించిన అన్ని విషయములకును ఆ చట్టము వర్తించును.

మరియు ప్రత్యేకించి—

(ఏ) దరఖాస్తుకు సంబంధించిన చర్యలు ఆ చట్టము యొక్క 4ఏ పరిచ్ఛేదపు భావములో ఆ చట్టము క్రింది చర్యలుగా భావింపబడును.

(బీ) న్యాయస్థానము ఆ చట్టపు 31వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదములు (2), (3) మరియు (4) లో నిర్దిష్టమైన ప్రక్రియను పాటించవలెను, మరియు అందు నిర్దిష్టమైన అధికారములను కలిగియుండును; మరియు,

(సీ) సహజ సంరక్షకునికి ఈ పరిచ్ఛేదపు ఉపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన కార్యములలో దేనినైనను చేయుటకు అనుజ్ఞ నిరాకరించుచు న్యాయస్థానము ఉత్తరువు చేసినచో, ఆ న్యాయస్థానపు నిర్ణయములపై సాధారణముగా ఏ న్యాయ స్థానమునకు అపీలు చేసికొనవగునో ఆ న్యాయస్థానమునకు, ఆ ఉత్తరువుపై అపీలు ఉండును

(1890లోని 8వ చట్టము).

(6) ఈ పరిచ్ఛేదములో "న్యాయస్థానము" అనగా దరఖాస్తుకు సంబంధించిన స్థిరాస్తి దేని అధికారిత యొక్క స్థానిక హద్దులలో గలదో ఆ నగర సివిలు న్యాయస్థానమనియు, లేక ఆ జిల్లా న్యాయస్థానమనియు, లేక సంరక్షకులు మరియు సంరక్షితుల చట్టము, 1890 యొక్క 4ఏ పరిచ్ఛేదము క్రింద అధికార మొసగబడిన న్యాయస్థానము అనియు అర్థము, మరియు ఆ స్థిరాస్తి ఒకటి కంటే ఎక్కువ న్యాయస్థానముల అధికారితల స్థానిక హద్దులలో ఉన్నచో, ఏ న్యాయస్థానపు అధికారిత యొక్క స్థానిక హద్దులలో ఆ స్థిరాస్తియందలి ఏ భాగమైనను ఉన్నదో ఆన్యాయస్థానము అని అర్థము.

మరణ శాసన రీత్యా సంరక్షకులు, వారి అధికారములు.

9. (1) ఔరస సంతానమైన తన మైనరు బిడ్డలకు సహజ సంరక్షకుడుగా వ్యవహరించు హక్కుగల హిందూ తండ్రి, వారిలో ఏ మైనరుకైనను శరీర రక్షణకొరకుగాని, మైనరుయొక్క (12వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన అవిభక్త హితము మినహా) ఆస్తి రక్షణకొరకుగాని ఈ రెండింటి రక్షణకొరకుగాని, వీలునామా ద్వారా సంరక్షకుని నియమించ వచ్చును.

(2) తల్లికన్న ముందు తండ్రి చనిపోయినచో, ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన నియామకము, ఎట్టి ప్రభావమును కలిగియుండదు, కాని తల్లి తన వీలునామా ద్వారా ఏ వ్యక్తినైనను సంరక్షకునిగా నియమింపకయే చనిపోయినచో ఆ నియామకము తిరిగి ప్రభావము కలిగియుండును.

(3) ఔరస సంతానమైన తన మైనరు బిడ్డలకు సహజ సంరక్షకురాలుగా వ్యవహరించు హక్కుగల హిందూ వితంతువు, మరియు ఔరస సంతానమైన మైనరు బిడ్డలకు సహజ సంరక్షకుడుగా వ్యవహరించు హక్కును తండ్రి కోల్పోయిన కారణమున అట్లు వ్యవహరించు హక్కు కలిగిన హిందూ తల్లి, వారిలో ఏ మైనరుకైనను శరీర రక్షణకొరకుగాని, మైనరు యొక్క (12వ పరిచ్ఛేదములో నిర్దేశింపబడిన అవిభక్త హితము మినహా) ఆస్తి రక్షణకొరకుగాని ఈ రెండింటి రక్షణ కొరకుగాని, వీలునామా ద్వారా సంరక్షకుని నియమించవచ్చును.

(4) అనౌరస సంతానమైన తన మైనరు బిడ్డలకు సహజ సంరక్షకురాలుగా వ్యవహరించు హక్కుగల హిందూ తల్లి, వారిలో ఏ మైనరుకైనను శరీరరక్షణ కొరకుగాని, మైనరు యొక్క ఆస్తిరక్షణ కొరకుగాని, ఈ రెండింటి రక్షణ కొరకుగాని వీలునామా ద్వారా సంరక్షకుని నియమించవచ్చును.

(5) అట్లు వీలునామా ద్వారా నియమింపబడిన సంరక్షకుడు, మైనరు యొక్క తండ్రియైనను, సందర్భానుసారముగా, తల్లియైనను చనిపోయినపిమ్మట మైనరుయొక్క సంరక్షకుడుగా వ్యవహరించుటకును, ఈ చట్టము క్రింద సహజ సంరక్షకుని హక్కులనన్నటిని, ఈ చట్టములోను వీలునామాలోను నిర్దిష్ట పరచబడినంతమేరకు మరియు అందు ఏవేని నిర్బంధనలు నిర్దిష్టపరచబడినచో వాటికి లోబడి, వినియోగించుటకును హక్కు కలిగియుండును.

(6) మైనరుగా ఉన్నది బాలిక అయినయెడల ఆమెకు వివాహము కాగానే అట్లు వీలునామా ద్వారా నియమింపబడిన సంరక్షకుని హక్కు అంతమొందును.

ఆస్తికి సంరక్షకుడుగా

10. ఎవరేని మైనరు యొక్క ఆస్తికి సంరక్షకుడుగా వ్యవహరించుటకు మైనరు అనర్హుడు

11. ఈ చట్టము ప్రారంభమైన పిమ్మట, ఏ వ్యక్తికినీ తాను మైనరు యొక్క వాస్తవిక సంరక్షకుడుగా లేక సంరక్షకురాలుగా ఉన్నానను ఆధారముపై మాత్రమే హిందూ మైనరు యొక్క ఆస్తిని వ్యయనము చేయుటకుగాని దాని విషయమున వ్యవహరించుటకుగాని హక్కు ఉండదు.

*వాస్తవిక సంరక్షకుడు, మైనరు యొక్క ఆస్తి విషయమున వ్యవహరించరాదు.*

12. మైనరుకు సమష్టి కుటుంబపు ఆస్తిలో అవిభక్త హితము ఉండి ఆ ఆస్తి కుటుంబములోని సభ్యులలో ఒక వయోజనుని నిర్వహణలో ఉన్న యెడల ఆ మైనరుకొరకు అట్టి అవిభక్త హితము విషయములో సంరక్షకుని నియమించ రాదు:

అయితే, అట్టి హితము విషయములో సంరక్షకుని నియమించుటకు ఉన్నత న్యాయస్థానమునకు గల అధికారితకు ఈ పరిచ్ఛేదములోని దేదియు భంగము కలిగించునదిగా భావింపబడరాదు.

*సమష్టి కుటుంబములో మైనరు యొక్క అవిభక్త హితమునకు సంరక్షకుని నియమించ రాదు.*

13. (1) న్యాయస్థానము ఒక వ్యక్తిని హిందూ మైనరుకు సంరక్షకునిగా నియమించుటలోగాని ప్రఖ్యాపించుటలోగాని ఆ మైనరు యొక్క సంక్షేమమునకే సర్వప్రాధాన్యత నొసగవలెను.

*మైనరు యొక్క సంక్షేమము సర్వ ప్రధానమైయుండుట.*

(2) ఏవరేని వ్యక్తి సంరక్షకుడుగా ఉండుట మైనరు సంక్షేమమునకు అనువుకాదని న్యాయస్థానము అభిప్రాయపడినచో, ఈ చట్టము యొక్క లేక హిందువులలో వివాహ విషయమున సంరక్షకత్వమునకు సంబంధించిన ఏదేని శాసనము యొక్క నిబంధనలను బట్టి అతనికి అట్టి సంరక్షకుడుగా ఉండుటకు గాని, ఆమెకు అట్టి సంరక్షకురాలుగా ఉండుటకుగాని, హక్కు ఉండదు.